క్లుప్తంగా

సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మకం : ఎమ్మెల్యే



బియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భువనగిరిటౌన్ : సన్నబియ్యం పంపిణీ చరిత్రాత్మకమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలివ్వకుంటే పోరుబాట



మాట్లాడుతున్న గోద శ్రీరాములు

భువనగిరిటౌన్ : నిరుపేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేయడంలో స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే స్పందించకుంటే పెద్ద ఎత్తున్న ధర్నా చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు హెచ్చరించారు. ఆదివారం భువనగిరిలోని సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తున్న ప్రభుత్వాలు.. పేదవాడికి 100 గజాల జాగ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, ప్రజా సంఘాల నాయకులు దాసరి లక్ష్మయ్య, వస్తువుల అభిలాష్, మండల కార్యదర్శి మరిపెల్లి రాములు, సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చింతల వెంకటేశ్వర్‌రెడ్డి

భువనగిరిటౌన్ : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రీమియర్ లీగ్ సీజన్ -1 క్రికెట్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పలిపాటి హరిబాబు, బీఆర్ఎస్ నాయకులు కూతాడి సురేష్, వల్లపు విజయ్, దండబోయిన బాల రాజు యాదవ్, శ్రీశైలం, దోసపటి హరీష్, మోతే మనోహర్, కాటు నరేష్, నాగారం నరేష్, పల్లెపాటి రాజలింగం, రవికుమార్,శివ ప్రసాద్,రాపాక నరేష్ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

రామన్నపేట : యువత క్రీడల్లో రాణించాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు గంగుల వెంకట రాజిరెడ్డి అన్నారు. రామన్నపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న ఆర్‌పీఎల్ సీజన్-3 క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు జినుకల ప్రభాకర్, గోదాసు పృథ్వీరాజ్, గుత్తా నర్సిరెడ్డి, ఎండీ రెహాన్, జెల్ల వెంకటేష్,రామిని రమేష్, ఎండీ అక్రం, గరిక సత్యనారాయణ, కోట సుధాకర్, కొమ్ము శేఖర్, మోటె రమేష్, శ్రీకాంత్, ఇనాయతుల్లాబేగ్, శంకర్, సాయికృష్ణ, మజీద్, వెంకటేష్ పాల్గొన్నారు.

25నుంచి మహా సభలు

భువనగిరిటౌన్ : ఈ నెల 25,26,27 తేదీల్లో ఖమ్మంలో నిర్వహించనున్న మహా సభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్ మూర్తి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీసీ కళాశాల బాలుర వసతి గృహంలో ఆదివారం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు, ఈర్ల రాహుల్, పట్టణ అధ్యక్షులు నేహాల్, జిల్లా కమిటీ సభ్యులు భవానిశంకర్, చింటూ సాయినాథ్, మహేష్, పవన్, రాకేష్ పాల్గొన్నారు.

ఆరూర్‌లో చలివేంద్రం ఏర్పాటు

వలిగొండ : మండలంలోని అరూరు గ్రామంలో కసిరబోయిన లింగయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆదివారం మాజీ జెడ్పీటీసీ పద్మ అనంత రెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బుర్ర నరసింహ, సుక్క ముత్యాలు, బండారు మహిపాల్ రెడ్డి, కరుణాకర్, రెబ్బస్ సత్తయ్య, తుమ్మల శ్రీనివాస్, చంద్రయ్య పాల్గొన్నారు.

కర్నాల సుదర్శన్‌కు సన్మానం

భువనగిరిటౌన్ : ఇటీవల మోటివేషనల్ ట్రైనర్ అవార్డు పొందిన భువనగిరికి చెందిన కర్నాల సుదర్శన్‌ను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూర వెంకటేష్, కొడారి వెంకటేష్ రాసాల సాయికుమార్ యాదవ్ ,రమేష్ , సంపత్, నరేష్ , వెంకటేష్, ముకేష్, శ్రీకాంత్, నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. సీతారాముల కల్యాణం

జిల్లావ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలను ఆదివారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరై కల్యాణాన్ని తిలకించారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



భువనగిరిటౌన్: కన్యకాపరమేశ్వరి ఆలయంలో భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న పురోహితులు



భువనగిరిటౌన్: పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో సీతారాముల కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



బొమ్మలరామారం : పల్లకి సేవలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దంపతులు



యాదగిరిగుట్ట : బీసీ కాలనీలో..



వలిగొండ : పట్టు వస్త్రాలు, తలంబ్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



యాదగిరిగుట్ట రూరల్: శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్న గొంగిడి సునీత



బీబీనగర్ : సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు



సంస్థాన్‌నారాయణపురం : రామలింగేశ్వరస్వామి ఆలయంలో..



వలిగొండ : తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు



మోత్కూరు : అభయాంజనేయ స్వామి దేవాలయంలో..



మోటకొండూర్‌లో..



అడ్డగూడూరు : జానకీపురంలో భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న పురోహితులు



రామన్నపేట : ఇంద్రపాలనగరంలో ..



ఆలేరు రామాలయంలో..



రాజాపేట : అభయాంజనేయ స్వామి దేవాలయంలో..



ఆత్మకూరు(ఎం)లో..



మోత్కూరు : ఆర్యవైశ్య భవన్‌లో..



భూదాన్‌పోచంపల్లి : శివారెడ్డిగూడెంలో ..



రామన్నపేట : నిధానపల్లిలో..



మోత్కూరు : కొండగడపలో..



భువనగిరిటౌన్ : జీఎన్ తిమ్మాపురంలో..



యాదగిరిగుట్టరూరల్: వంగపల్లిలో..

ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నెరవేర్చాలి

యాదగిరిగుట్ట : ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12వేల ఇస్తామని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టకు చెందిన జై హనుమాన్ ఆటో యూనియన్ (ఏఐటీయూసీ)అధ్యక్షుడు కళ్లెం సిద్దులుగౌడ్, తుమ్మల ఇస్తారి, మన్సూర్ పాషా ఆధ్వర్యంలో వివిధ ఆటో కార్మిక సంఘాలకు చెందిన కార్మికులు ఏఐటీయూసీలో చేరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి, ఆటో కార్మికులు సామల శ్రీనివాస్, వంగపల్లి శ్రీను, నాగరాజు, పాండు, ప్రదీప్, కర్ణాకర్, గొట్టిపర్తి బాలరాజు, కోల వెంకటేష్, మొగులయ్య పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి

మోటకొండూర్ : ఈ నెల 15న మండల కేంద్రంలో నిర్వహించనున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్య నారాయణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, దాసరి లక్ష్మయ్య, గాదెగాని మాణిక్యం, నర్సింహ, బొట్ల జహంగీర్ తదితరులు ఉన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

అడ్డగూడూరు : మండలంలోని డి. రేపాక గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటేశ్వర్లు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన, చిప్పలపల్లి పరుశురాములు, సీసీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

'మా భూమి' రథయాత్రను విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్ : బీసీ, ఎస్సీ, ఎస్టీ రాజ్య స్థాపనకు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14నుంచి డాక్టర్ విశారధన్ మహారాజ్ నిర్వహించనున్న 'మా భూమి' రథయాత్రను జయప్రదం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ అన్నారు. ఆదివారం రథయాత్రకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, లింగస్వామి, మహేష్, శ్రీకాంత్, నరేందర్, స్వామి పాల్గొన్నారు.

వీడ్కోలు సమావేశం

రామన్నపేట : మండల కేంద్రంలోని కృష్ణవేణి హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో కరస్పాంటెండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, డైరెక్టర్లు జెల్ల వెంకటేష్, ఊట్కూరి నర్సింహ, ప్రిన్సిపాల్ బి.యాదగిరి, వైస్‌ప్రిన్సిపాల్ రషీద్, అకడమిక్ ఆర్గనైజర్ ఐతరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ

గుండాల : పేదలకు కడుపునిండా భోజనం తినాలన్న ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం అందిస్తుందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఆదివారం గుండాల మండలం మాసాన్‌పల్లిలోని దళితవాడలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం డైరెక్టర్ పాలడుగు చిన్న ఐలయ్య ఇంట్లో కుటుంబ సమేతంగా భోజనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా ఇలాంటి పథకం లేదన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షు డు సంజీవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షంగౌడ్, మాజీ ఎంపీపీ ద్యాప కృష్ణారెడ్డి, బీర్ల అనిత, కే మిడి కుమార్, మాజీసర్పంచ్ ధనమ్మ పాల్గొన్నారు.



మాసాన్‌పల్లిలో పాలడుగు చిన్న ఐలయ్య ఇంట్లో భోజనం చేస్తున్న బీర్ల ఐలయ్య దంపతులు

'గుట్ట'లో జై సంవిధాన్ ర్యాలీ

యాదగిరిగుట్ట : జై బాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని మాట్లాడారు. జై బాపు, జై భీం, జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణకు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ అనిత ఐలయ్య, మాజీ కౌన్సిలర్ మల్లేష్, నాయకులు గుండ్లపల్లి భరత్, గుండు నర్సింహ, ఎరుకల హేమేందర్, బాల్‌రెడ్డి, గుండు జ్యోతి, బూడిద భాస్కర్, బొజ్జ సాంబేష్ పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

చౌటుప్పల్ రూరల్: ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కడుపు నింపడానికే సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రైతులు సన్న వడ్లను ఎక్కువ సాగు చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ చిలుకూరు ప్రభాకర్‌రెడ్డి,నాయకులు పబ్బు రాజు, ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, బొమ్మని సాయి తదితరులు పాల్గొన్నారు.



పంతంగిలో సన్నబియ్యం లబ్ధిదారుడి ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

14నుంచి సైకిల్ యాత్ర

భువనగిరిటౌన్ : 14నుంచి డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్రను నిర్వహించనున్నట్లు డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి దయ్యాల మల్లేష్ తెలిపారు. ఆదివారం హనుమాపురం గ్రామంలో సైకిల్ యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, నాగేష్, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'భారతి సిమెంట్' సేవలు అభినందనీయం : ఏసీపీ

చౌటుప్పల్ : భారతి సిమెంట్ పరిశ్రమ సేవలు అభినందనీమని చౌటుప్పల్ ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి అన్నారు. శ్రీరామ నవమిని పురస్కరించుకుని పట్టణ కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం జరిగిన శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణ మహోత్సవంలో భక్తులకు భారతి సిమెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్లను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీసిమెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ చంద్రకాంత్, టెక్నికల్ ఇంజనీర్ సాగర్‌రెడ్డి, స్థానిక డీలర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న ఏసీపీ మధుసూదన్‌రెడ్డి

ప్రజాశ్రేయస్సు, దేశాభివృద్ధే బీజేపీ లక్ష్యం

భువనగిరిటౌన్ : ప్రజాశ్రేయస్సు, దేశాభివృద్దే బీజేపీ లక్ష్యమని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు రత్నపురం బాలరాం అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు నర్ల నర్సింగరావు, సందెల నరసింహ, పాండు, దొంత సుమిత్ర, చందా ఇందిరా ఈశ్వర్ గుప్తా , మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మాయ దశరథ, చందా మహేందర్ గుప్తా, ఆకవరం వైజయంతి, పంచద్దుల బలరాం, కోళ్ల భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, గంజి బస్వలింగం, చొక్కారెడ్డి, రచ్చ సత్యనారాయణ, వెంకటేశం, బస్వయ్య, ప్రభాకర్, అంబదాస్, బాలరాజు, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, నాయకులు కె.నాగార్జున్‌రెడ్డి, గౌరు శ్రీనివాస్, ఏనుగు జితేందర్‌రెడ్డి, పోచం సోమయ్య, చేకూరి మల్లేషం, ప్రకాష్, రాము, తిరుమలేష్, మనోహర్, జినుకల దశరథ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మాజీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, ముత్యాల భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన, భిక్షమాచారి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, వనం ధనుంజయ్య, గోశిక పురుషోత్తం, చింతకింది సంపత్, గోశిక ధనుంజయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, కొమ్ము యాదయ్య, కట్కూరి భిక్షపతి, సిందం లింగయ్య, కూనూరు సుధాకర్, యాదాసు లక్ష్మన్, కడారి వెంకటేష్, రమేష్ పాల్గొన్నారు.



భువనగిరిటౌన్ : బీజేపీ జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్‌గౌడ్

రాజాపేట : మండలంలోని బసంతపురం, రాజాపేట గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేకల రమేష్, కానుగంటి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు కాయితి బాల్‌రెడ్డి, మెండు భగవాన్‌రెడ్డి, గాండ్ల నర్సింగరావు, శేఖర్‌రెడ్డి, వినోద్, సాధనబోయిన శంకర్, ఐరేణి శ్రీధర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు కొరటికల్ గ్రామాల్లో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, రాష్ట్ర నాయకులు తుమ్మల మురళీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, మత్స్యగిరి, దయ్యాల కుమారస్వామి, పైళ్ల ప్రశాంత్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు డబ్బీకార్ సాహేశ్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సుర్కంటి రంగారెడ్డి, గంజి బస్వలింగం, నోముల గణేశ్, మేకల చొక్కారెడ్డి, రచ్చ సత్యనారాయణ, చెరుకు వెంకటేశం, బస్వయ్య పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండల వ్యాప్తంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కామిటికారి కృష్ణ, బోగ శ్రీనివాస్, బైరి మహేందర్, లక్ష్మి, తేరాల శంకర్, రాజు, భాస్కర్, కిషన్, సాయినాథ్, రవి, నాగరాజు, శ్రీకాంత్, స్వామి పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీఎన్ రెడ్డి, ఆవుల భిక్షపతి, ఆలకుంట్ల దయాకర్, భోగారం రామదాస్, యాట నరసింహ, జినుకల నరాయణ,కృష్ణ యాదవ్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలవ్యాప్తంగా ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర నాయకులు దోనూరి వీరారెడ్డి, మండల అధ్యక్షుడు సుర్వి రాజుగౌడ్, దేవందర్, జక్కలి రాజు పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గూడూరు నారాయణరెడ్డి, ఇంజమూరి ప్రభాకర్, గోపాల్‌రెడ్డి, బలరాం, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌గౌడ్, సదానందంగౌడ్, లింగారెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణకేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, ఆవిర్భావ దినోత్సవ కన్వీనర్ రంగ సత్యం, పట్టణ ఉపాధ్యక్షుడు మల్లేశంగౌడ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు మందోజి నరేష్, సుడుగు రాజిరెడ్డి, బుచ్చిబాబు, తాళ్ల భాస్కర్‌రెడ్డి, లెంకలపల్లి శ్రీనివాస్, కర్రె లక్ష్మయ్య, ఆలేటి కర్ణ, శివరాత్రి శ్రీశైలం, దేవేందర్, పల్లపు శ్రీను, కల్యాణ్, ప్రవీణ్, పర్వతాలు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి పింగళి విజయభాస్కర్‌రెడ్డి, నిమ్మల అవినాష్‌రెడ్డి, మచ్చ వివాకర్‌రెడ్డి, తోటకూరి శ్రీకాంత్, కార్తీ, సురేష్, రామచంద్రయ్య యాదవ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు ఆధ్వర్యంలో ఆ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంతగుర్తి నియోజకవర్గ కోకన్వీనర్ కురాకుల వెంకటేశ్వర్లు, మాజీ అధ్యక్షుడు ఇమ్మానియల్ , సోమిరెడ్డి నర్సిరెడ్డి, మారటి కుమారస్వామి, నవీన్ కుమార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేవూరి పిచ్చమ్మకు నివాళి

మోత్కూరు : మండలం దాచారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేవూరి ధర్మేందర్‌రెడ్డి మాతృమూర్తి నేవూరి పిచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డిలు ఆదివారం పిచ్చమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, పొన్నబోయిన రమేష్, జంగ శ్రీను, కె.యాకూబ్‌రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, లక్ష్మీనర్సింహా రెడ్డి, మాజీ ఎంపీపీ రచ్చ కల్పన పాల్గొన్నారు.

బీటీ రణదివేకు నివాళి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో మండల బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సీఐటీయూ, అఖిల భారత వ్యవస్థాపక అధ్యక్షుడు బీటీ.రణదివే వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రణదీవే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు కూరెళ్ల నర్సింహ్మా, సీపీఎం జిల్లా నాయకులు బొల్లు యాదగిరిలతో పాటు ఎస్.కె.శ్రీను, కందుకూరి నర్సింహ్మా, కూరెళ్ల శ్రీశైలం, కూరెళ్ల రోశయ్య, జిట్ట మల్లేష్, మల్లేష్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : ఈ నెల 14వరకు కొనసాగనున్న మహనీయుల జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆదివారం పట్టణంలోని పలు వార్డులతో పాటు మండలంలోని అనాజిపురం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, సిరిపంగ శివలింగం, ఇటికల దేవేందర్ మాదిగ, బర్రె నరేష్, కాకునూరి మహేందర్,మేడి కోటేష్, డాకూరి ప్రకాష్, నాగారం శంకర్, సీహెచ్ నాగులు, ఎండీ మునీర్, బర్రె నగేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.